# క్రై కౌంటర్

website:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 131 ప్రకాశం, మంగళవారం 10- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....మార్కాపురం... పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు అలాగే ముంపు గ్రామాల బాధితులకు వచ్చే బడ్జెట్లో రూ 2 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది.....

## పలకల క్వారీ లో పడి యువకుడు మృతి....



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా... మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీకి చెందిన ముగ్గురు స్నేహితులు సరదాగా మార్కాపురం మండలం రాయవరం పరిధిలో ఉన్న పలకల క్వారీలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లగా అందులో ఒక యువకుడు కాలుజారి నీటిలో గల్లంతైన సంఘటన జరిగింది. దీనితో ఇద్దరు యువకులు, భయపడి వెంటనే పోలీసులకు, కుటుంబ సభ్యులకు, సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రామీణ, పట్టణ, పోలీసులు, గజ ఈతగాళ్ల ద్వారా మృతదేహాన్ని వెలికి తీశారు. సంఘటనపై గ్రామీణ ఎస్సై వేమన,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.....

## వక్ఫ్ ఆస్తులు ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోం,



క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....వక్ఫ్ ఆస్తులు ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోం, మైనారిటీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్, షేక్ సుల్తాన్ భాష ప్రతిదీ ప్రైవేటు పరం చేసే చంద్రబాబు సర్కార్ తాజాగా వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వపరం చేసి ఆపై ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తోందని వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్, జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్ భాష విమర్శించారు. వక్ఫ్ ఆస్తులు కేవలం పేద ముస్లింల సంక్షేమానికి ఉద్దేశించినవి అని ఆయన పేర్కొన్నారు. అలాంటి ఆస్తులను ప్రైవేటు వ్యక్తులు తీసుకొంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వక్ఫ్ చట్టంలోవుంటే అందుకు భిన్నంగా ఏపీ సర్కార్ ఈ ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేయడానికి ప్రయత్నించడం నేరపూరితమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కూటమి సర్కార్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సివుందని ఆయన పేర్కొన్నారు. పేద ముస్లింలకు చెందిన ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకొనేది లేదని ఆయన హెచ్చరించారు. పేద ముస్లింలకు దుల్హాన్ తదితర పథకాలను అమలు చేయకపోగా పేద ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించాలని చూడటం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వారికి ఇవ్వాలన్న ఆలోచనను కూటమి సర్కార్ విరమించుకోకపోతే ముస్లిం సమాజం నుంచి పెద్ద ఎత్తున్న ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వంలో ఉన్న ముస్లిం మంత్రులతోపాటు ముస్లిం నేతలు తమ సమాజానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేయకుండా ఉండేందుకు వైసీపీ పెద్ద ఎత్తున్న పోరాటానికి సిద్ధమవుతోందని, ముస్లిం సమాజం తమతో కలసి నడవాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు.....

## విద్యార్థులు ప్రగతి పరిశీలన



క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ ఎస్ సి విద్యార్థుల 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల యొక్క ప్రగతిని డి ఈ ఓ ఆర్ బాలాజీ రావు సోమవారం పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ పబ్లిక్ఏ విధంగా ప్రిపేర్ అయ్యారో గమనించి విద్యార్థులకు సలహాలు, సూచనలను తెలియజేశారు.ఆయన వెంట ఉప విద్యాశాఖ అధికారి పీవీ నరసింహారావు, ఎంఈఓ 2 సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.


## విద్యార్థులకు కళ్ళజోడ్లు అందజేత



వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, మండలంలోని చుండిలో మోడల్ స్కూల్, వివి పాలెం జెడ్.పి.హెచ్.పాఠశాల,పోకూరు , కేజీబీవీఎస్ పాఠశాలగురుకులం పాఠశాల విద్యార్థులకు ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. పాఠశాల కంటి ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా చూపు సమస్యలను ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ఉచితంగా కళ్లజోడ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్ధప్ప పాఠశాల ఉపాధ్యాయులు, ఆప్తమాలిక్ ఆఫీసర్ రావూరి చంద్రశేఖర్ రావు ,ఆరోగ్య శాఖ సిబ్బంది , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు కళ్లజోడ్లు అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి సహకారం అందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, చదువులో మెరుగైన ప్రగతి సాధించేందుకుసహాయపడటం లక్ష్యం అనిచెప్పారు. ఈ కార్యక్రమంలో .పి.శివరామయ్య , సి.హెచ్. ఓ.పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల కొరతను తీర్చండి..

మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ అన్నా.. ప్రజా సమస్యల ఫిర్యాదు...



క్రైమ్ కంట్రోల్ న్యూస్.... మార్కాపురం జిల్లా....మార్కాపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని రోజుల కిందట, 53 మంది వైద్యులను మరొక వైద్యశాలకు బదిలీ చేసిన సందర్భంగా.. హాస్పిటల్లో రోగులు పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం పునరాలోచించి మరల వైద్య సిబ్బందిని నియమించాలని మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ అన్న వెంకట రాంబాబు ప్రజా సమస్యల ఫిర్యాదు కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు...ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు.....




క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....మార్కాపురం... పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు అలాగే ముంపు గ్రామాల బాధితులకు వచ్చే బడ్జెట్లో రూ 2 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది....




క్రైమ్ కౌంటర్ న్యూస్.....ఈరోజు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై. ఓ. నందన్ ,ని కలిసిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా..వివరాలలోకి వెళితే..

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలు పరచాలని అలాగే 50% రాయితీతో అద్దె చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరిన వెంటనే ఈనెల 18/02/2026 న ఉదయం 11 గంటలకు జరగబోయే బహిరంగ వేలములో దివ్యాంగులు పాల్గొనాలని వారికి కేటాయించిన రిజర్వేషన్ ప్రకారం షాపులు ఇవ్వటం జరుగుతుందని చెప్పడం జరిగింది. జిల్లా కార్యదర్శి బాలాజీ ఉమామహేశ్వర లాల్, సునీల్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

## డెలివరీ సౌకర్యాలు



వలేటిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,ప్రాథమిక ఆరోగ్యంద్రానికి ప్రతినెల తొమ్మిదో తేదీన ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద సరిపడా రక్త పరీక్షలను బి.పి,షుగర్, హెచ్ బి,పరీక్ష లను చేసామని వైద్యాధికారి సిద్ధప్ప తెలిపారు. పి హెచ్ సిలో డెలివటానికి సౌకర్యాలను గురించి కల్పించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివరామయ్య, సూపర్వైజర్లు కే పద్మావతి,కేతురా రక్తపరీక్షలు ఎల్ టిలావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,లింగసముద్రంపంచాయితీ జంగంరెడ్డిపాలెంలో సోమవారం జరిగిన రామాలయం ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలలో క శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు వేదమంత్రాలతో స్వాగతం పలుకుతూ ఆలయంలోనికి తీసుకువెళ్లారు. ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. ఉత్సవాల సందర్భంగా, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా గ్రామానికి విచ్చేయగా, వారందరినీ ఆయన పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి వెంకట్రావు, పున్నపు చెన్నయ్య, కొట్టే ఆచారి, వెంకట దాసు కొట్టే శేషు, రామిశెట్టి శేషు సింహాద్రి, కొట్టే విష్ణు తేజ మద్దిశెట్టి శ్రీకాంత్, అన్నంగి రాజేష్, ఫణీంద్ర పాల్గొన్నారు.

# పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ (మీ కోసం) కార్యక్రమంకు 124 ఫిర్యాదులు









**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా.....**
ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో 'మీ కోసం' కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐపియస్., ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం"(గ్రా+=వా) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు.

అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ , తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు రూరల్ ఇన్స్పెక్టర్ యం.శేషగిరి రావు, సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు, కొండేపి సీఐ సోమశేఖర్, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు....

# ప్రపంచ మానవ హక్కుల కౌన్సిల్ నుండి ప్రతిష్టాత్మక పురస్కారం




**పామూరు,ఫిబ్రవరి 9, క్రైం కౌంటర్** వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కడప నగరంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు అన్సారీ , రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ సాహెబ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేశారు.

సమాజ సేవ, మానవ హక్కుల పరిరక్షణ, ప్రజా సంక్షేమ రంగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులను ఈ సందర్భంగా సత్కరించారు. ముఖ్యంగా సౌత్ ఇండియా అడ్వైజర్ సయ్యద్ నజీర్ , రషీద్ బాషా ,ఆదినారాయణ శ్రీధర్ ని అవార్డులతో సన్మానించారు.

ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు అన్సారీ మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ సాహెబ్ మాట్లాడుతూ, సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు.కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. నిర్వాహకులు అవార్డు గ్రహీతలను అభినంది. భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాన్షించారు.


# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ఫిబ్రవరి 12వ తేదీ జరుగు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ, ఏఐటియుసి నాయకులు కార్మికుల్లోకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే వీర రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఉపయోగపడే చట్టాలను కుదిస్తూ ప్రజా సంక్షేమాన్ని మరిచి కార్పొరేటర్లకు ఉపయోగపడే చట్టాలను చేస్తుందని ఆయన అన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించి వాటి స్థానంలో నాలుగు కోడ్లను తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కోడ్లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12వ తేదీ సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు రైతు సంఘాలు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి,




వై ఆనంద్ మోహన్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో కార్మికులను కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయడానికి కార్మికులకు సన్నద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎం లక్ష్మీనారాయణ, కే రాము, పి కోటేశ్వరరావు, బి బాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# జెసి కల్పన కుమారీను కలిసిన బెజవాడ సురేష్ రెడ్డి





**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి**,నగరంలోని ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్ కల్పన కుమారిను సోమవారం మర్యాదపూర్వకంగ కలిసి బెజవాడ సురేష్ రెడ్డి పలు అంశాలపై చర్చించారు.

# డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ భూసార పరీక్షల శిక్షణ కార్యక్రమాలు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గుంతకల్లు సహకారంతో, పీఎం ఉష కార్యక్రమం ఆర్థిక సహకారంతో డ్రోన్ పైలెట్ టెక్నాలజీ భూసార పరీక్షల నిర్వహణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే సర్టిఫికెట్ కోర్సులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్, ఇటువంటి కార్యక్రమాన్ని తమ కళాశాలలో ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించినందుకు కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ నారాయణ భరత గుప్తాకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గుంతకల్లు వారికిధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం ఐదు రోజులు జరుగుతుందని, తమ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఈ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు శాస్త్రవేత్తలు డాక్టర్ జ్యోతి డాక్టర్ వివేక కామత్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ నేటి వ్యవసాయంలో ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు. పెరుగుతున్న జనాభా యొక్క అవసరాలకు తగ్గట్టుగా దిగుబడి వచ్చే విధంగా పంటలను పండించుకోవాలని వారు విన్నవించారు. ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు పిచికారికి డ్రోన్లను ఉపయోగించుకోవచ్చని వారు తెలియజేశారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ ప్రతినిధులు ప్రతాప్, ప్రవీణ్, నరేష్ రోహిణి తదితరులు పాల్గొన్నారు. ఐదు రోజులు పాటు ఈ సర్టిఫికెట్ కోర్స్ జరుగుతుందని వారు తెలిపారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమం వృక్ష శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో భూసార పరీక్షల శిక్షణా కార్యక్రమం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. శ్రీహరి, డాక్టర్ జె. హనుమంతరావు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, బి. కమల బాబు, డాక్టర్ కె వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతతో పనిచేయాలి .ఎమ్మెల్యే ఇంటూరి



**లింగసముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి**,రైతుల రెవిన్యూ కష్టాలకు ఫుల్ స్టాప్ పెట్టేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను లింగసముద్రంలో ఆయన రైతులకు పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే కార్యక్రమంలో ఇష్టం వచ్చినట్లు రికార్డులు తయారుచేసి, రైతులందరికీ కొత్త సమస్యలు తెచ్చి పెట్టారని విమర్శించారు. అధికారులపై ఒత్తిడితెచ్చి రీ సర్వేను హడావుడిగా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. మొదటగా పాసుపుస్తకాలపై జగన్ ఫోటోను తొలగించి, రాజముద్రతో కూడిన పుస్తకాలను ప్రస్తుతం అందిస్తున్నామని చెప్పారు. అలాగే విస్తీర్ణంలో తేడాలు, ఆన్లైన్ సమస్యలు, రికార్డులను సరి చేయడం వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలని, అంతకు మించిన సమస్యలను మాత్రమే సబ్ కలెక్టర్ కోర్టుకు వెళ్లేలా చూడాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ అధికారులు ప్రస్తుత రీ సర్వే విషయంలో మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకతీతంగా రైతులందరికీ న్యాయం చేయాలని, సున్నితమైన సమస్యలను తన దృష్టికి వెంటనే తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ హనుమాయమ్మ, ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు, మండల ఎడ్యుకేషన్ అధికారి మాల్యాద్రి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ పార్టీ నాయకులు ఆడపా రంగయ్య వంకాయలపాటి మాల్యాద్రి, బింకం శేషయ్య, జంపాల శివ, పొంకం బ్రహ్మయ్య , అంగులూరి చిన్న కొండయ్య మరియు కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేపీఎల్ 5 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో.కందుకూరు ప్రీమియర్ లీగ్ (–5) పోటీలను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో మొత్తం 24 టీములు పోటీ పడుతుండగా, ఆయా జట్ల క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. క్రీడల ప్రారంభానికి ముందుకేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయాన్ని ఆటలకు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి స్పోర్ట్స్ కోటా శాతాన్ని పెంచిందనిగుర్తు చేశారు. యువకులు క్రీడల్లో సత్తా చాటి కందుకూరుకు మంచి పేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా కందుకూరులో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయిస్తానని క్రీడాకారుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. తగిన స్థలాన్ని ఎంపిక చేసి, తన సొంత నిధులతో ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. 2014 –19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, ఇదే ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అడుగు పడిందని గుర్తు చేశారు. 75 శాతం నిర్మాణం టిడిపి హయాంలోనే పూర్తయిందని, కాగా గత వైసిపి ప్రభుత్వంలో కనీసం రేకులను కూడా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. ఇటీవల కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సాజిద్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ సంతాపం ప్రకటించారు. సాజిద్ మంచి వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, షేక్ సలాం, షేక్ సలాం, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్బాషా, షేక్ ఖాదర్ వలీ, కేపీఎల్ టోర్నమెంట్ కమిటీ నిర్వాహకులు షేక్ జలీల్, షేక్ రియాజ్, కె చిరంజీవి, షేక్ మస్తాన్ వలి,షేక్ నాయబ్ రసూల్ నాగరాజు పాల్గొన్నారు.

# మాలకొండయ్య పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించిన బి గంగసాని




**పామూరు, ఫిబ్రవరి 9, క్రైం కౌంటర్** పామూరు మండలం కోడిగుంపల గ్రామం ఎస్ సి కాలనికి చెందిన వైసిపి కార్యకర్త కొడవటికంటి మాలకొండయ్య( 55 ) ఈ మధ్య కాలంలో అనారోగ్యం తో బాధపడుతూ చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న పామూరు మండలం వైయస్సార్సీపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి కొంత హార్దిక సహాయం చేశారు.వారి తోపాటు సిహెచ్ రమణయ్య, ఏం మాధవ, భీమవరపు మాల్యాద్రి, బ్రింగి వెంకటేశ్వర్లు, కె ఏసు రత్నం, ఎస్ ఆనందరావు, కె యేబు, ఏలీయా, కె యాకోబు, ఎస్ దానియేలు, కె చిన్న, కె రత్తయ్య, కె ఆశీర్వాదం, ఎస్ సుమన్,సురేష్,రమేష్ ,రాజేష్ , బాబు, ఎస్ వక్రిమయ్య తదితరులు పపాల్గొని పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించారు.

# ఆపదలో ఆపన్న హస్తం మానవత సంస్థ



**పామూరు, ఫిబ్రవరి 9, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని సీతారామ తోట నాలుగో వీధిలో నివాసం ఉంటున్న దర్శకుంట్ల నాగేశ్వరరావు అనారోగ్యంతో స్వర్గస్తులైనట్లు పామూరు మానవత సంస్థ కు తెలిపారు, వారి ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా సోమవారం పామూరు మానవత సంస్థ వారు ఆ కుటుంబాన్ని పరామర్శించి,మట్టి ఖర్చులు కొరకు రు 5000 లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి ,అధ్యక్షులు వెండిదండి వెంకటేశ్వర రెడ్డి ,కార్యదర్శి తూదేడ్డి వెంకటేశ్వర రావు ,మెడబలిమి ముసలయ్య,బి ఎస్ రంగారెడ్డి,కోట వెంకట కృష్ణారెడ్డి,కోడూరి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రకాశం ఈఈఈ విద్యార్థుల 132 కేవీ సబ్‌స్టేషన్‌కు సందర్శన

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో మూడో సంవత్సరం ఈఈఈ విద్యార్థుల కోసం కందుకూరు––కోవూరు రోడ్డులో ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్‌కు ఫీల్డ్ విజిట్‌ను సోమవారంనిర్వహించారు.ఈ ఫీల్డ్ విజిట్ సందర్భంగా ఏపీ ట్రాన్స్కోకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యం. శోభ రాణి విద్యార్థులకు సబ్‌స్టేషన్‌లో ఉపయోగించే వివిధ విద్యుత్ పరికరాలు, విద్యుత్ ప్రసరణ విధానం, రక్షణ వ్యవస్థలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ముఖ్యంగా మెరుపు నిరోధకాలు, కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు, వోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఐసోలేటర్లు, సర్క్యూట్ బ్రేకర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, వివిధ రకాల కండక్టర్ల పనితీరును ప్రాక్టికల్‌గా చూపిస్తూ వివరించారు.అంతేకాకుండా గేట్ పరీక్షలు ఇతర పోటీ పరీక్షలకు సక్రమంగా సిద్ధమైతే ఎలక్ట్రికల్ విభాగంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అవకాశాలు ఉన్నాయని ఆమె విద్యార్థులను ప్రోత్సహిస్తూ మార్గదర్శక సూచనలు అందించారు. ఆమె వివరణా విధానం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.

విద్యార్థులు ఈ సందర్శనకు అవకాశం కల్పించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి. శ్రీనివాస్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలనుతెలిపారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ అవగాహనను పొందేందుకు ఇలాంటి ఫీల్డ్ విజిట్లు



ఎంతో అవసరమని తెలిపారు. ఈఈఈ విభాగం ఇలాంటి విద్యా పర్యటనలను మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, ఈ తరహా ఫీల్డ్ విజిట్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు ఈ కార్యక్రమం విద్యార్థుల అకడమిక్ కెరీర్ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని అభినందించారు.ఈ సందర్శనలో ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ మీరా షరీఫ్, అకడమిక్ ఇన్చార్జి మీరవలి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు యం. నిఖిల్, పి. ఏడుకొండలు, పి.యం. రూప, ఐ. శ్రీదేవి, డాక్టర్ షేక్ ఆరిఫ్ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు డిఇఓ బాలాజీ రావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. బాలాజీ రావు పిలుపునిచ్చారు.సోమవారం కందుకూరులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును, వారి విద్యా సామర్థ్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక సూచనలను చేశారు: నిరాశ వద్దు – పట్టుదల ముఖ్యం: పదవ తరగతిలో సెకండ్ క్లాస్ లేదా థర్డ్ క్లాస్ మార్కులు వచ్చినంత మాత్రాన విద్యార్థులు నిరాశ చెందకూడదని ఆయన హితవు పలికారు. తక్కువ మార్కులు వచ్చిన వారు కూడా పట్టుదలతో శ్రమిస్తే భవిష్యత్తులో ఐఏఎస్ ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి అధికారులయ్యే అవకాశం ఉంటుందని ఉదాహరణలతో వివరించారు. ఎస్ సి ఈఆర్ టి మోడల్ పేపర్స్: ప్రభుత్వం విడుదల చేసిన మోడల్ పేపర్లను విద్యార్థుల చేత క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్: పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున సమయాన్ని వృథా చేయకుండా, ప్రణాళికాబద్ధంగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టడీ లో ఉన్న తెలుగు టీచర్లు , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం -దద్దాల





**పామూరు, ఫిబ్రవరి 9, క్రైం కౌంటర్** వైఎస్సార్‌సీపీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ భరోసా ఇచ్చారు. పామూరు మండలం మోపాడు గ్రామంలో నిర్వహించిన పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ రచ్చబండ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీని గ్రామస్థాయి లో పటిష్టం చేసేందుకు అందరం కలిసి పని చేద్దామని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో కార్యకర్తలు ఒక తాటిపై ఉండి అందరి ఆమోదంతో కమిటీలు ఏర్పాట్లు చేసుకున్నట్లయితే పార్టీ మరింత బలపడుతుందన్నారు.కమిటీ లలో నియమితులైన అందరికీ పార్టీ గుర్తింపు కార్డుల అందజేయటం జరుగుతుందన్నారు. జగనన్న అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించామని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఎక్కడా లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ప్రజలకు సంపూర్ణంగా పథకాలు అమలుచేయడంలో విఫలమైందన్నారు.రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా, జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి, కనిగిరి లో పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు..మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎవరూ అధైర్యపడవద్దని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అందరమూ అహర్నిశలు పనిచేసి రాబోయే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రి గా,ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్కి అండగా నిలబడి ఎమ్మెల్యేగా గెలుపించుకుందామన్నారు.ఈ సమావేశంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య,పార్టీ జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,ఎలిక అచ్చయ్య,శ్రీరామ శ్రీనివాసులు,మన్నెం మాధవ,పుట్లూరి రవీంద్రరెడ్డి,కోట సుధాకర్ రెడ్డి, బొట్ల హజరత్ రావు,బోయల్ల తిరుపతిరెడ్డి, సంగు రవాణారెడ్డి, షైక్ నాగూర్ బాష,కొత్తపల్లి నాయబ్ రసూల్,బోయల్ల మాధవ రెడ్డి, పాలకొండ హాజరత్ రెడ్డి, బోయల్ల మల్లికార్జున్,పాతపాటి మధు,పాలకొండు నాగేశ్వరరెడ్డి, బోయల్ల సురేష్ దండు సుధాకర్,కల్లూరి జగన్,దండు నారాయణ రెడ్డి,బొట్ల హాజరత్,గాజులపల్లి బాబు,మూలే కోటిరెడ్డి,మాలకొండ రెడ్డి, పేరం కొండారెడ్డి,సవరం వెంగయ్య,వా

# ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిపాదిత రక్షణ ప్రాజెక్టుల సత్వర అభివృద్ధికి, వ్యవస్థ బలోపేతానికి చొరవ చూపండి

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను కోరిన ఎంపీలు లావు, మాగుంట

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి**,ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, రక్షణ తయారీ రంగాలకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చొరవ చూపి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈరోజు ఢిల్లీలో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, దేశ రక్షణ బలోపేతానికి ఈ ప్రాజెక్టులు అత్యంత కీలకమన్నారు.రాష్ట్రంలో ప్రతిపాదిత దొనకొండలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ స్థాపన, నెల్లూరులో ఉత్కర్ష అల్యూమినియం ధాతు నిగమ్ లిమిటెడ్ (యుఏడిఎన్ఎల్) అల్యూమినియం అలాయ్ ప్లాంట్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలని, అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎమ్ సిఎ) లైట్ తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, విశాఖపట్నం సమీపంలో నౌకాదళ పరికరాలు, ఆయుధాల పరీక్షా కేంద్రం వంటివి చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ మంజూరు, రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన తయారీ హబ్‌లను కలుపుతూ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, స్వదేశీ రక్షణ ఉత్పత్తిని ప్రోత్సహించడం, రాష్ట్రంలో ఏరోస్పేస్ రక్షణ తయారీ హబ్‌ల అభివృద్ధి, ఇందులో ఐఐటి తిరుపతిలో డిఆర్డిఓ ఇండస్ట్రీ––అకాడెమియా సెంటర్



ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపన, సాధారణ ఆయుధ నిల్వ విధానం రూపకల్పనలో చొరవ చూపాలన్నారు. ఈ ప్రాజెక్టులకు త్వరిత ఆమోదాలు లభిస్తే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు తోడ్పడటంతో పాటు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి, దేశ రక్షణ స్వావలంబనకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

# సినిమా



## సినిమాలకు భారీ సెట్స్..

తెలుగు సినిమా ప్రపంచంలో సక్సెస్ ఫుల్ దర్శకులలో డైరెక్టర్ గుణశేఖర్ ఒకరు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం యుఫోరియా సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 6న విడుదలైన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తుంది. ఇందులో భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగ ఓ ఇంటర్వ్యూలో గుణశేఖర్ మాట్లాడుతూ తన సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే సినిమా కోసం తాను వేసే భారీ సెట్స్ గురించి.. ఆ సమయంలో మహేష్ తనకు ఇచ్చిన సున్నితమైన హెచ్చరిక గురించి బయటపెట్టారు. మహేష్ మాటలు తనను ఎంతో మార్చాయని అన్నారు.చూడాలని ఉంది, ఒక్కడు, అర్జున్, సైనికుడు ఇలా ప్రతి సినిమాకు భారీ సెట్స్ వేశారు గుణశేఖర్. అప్పట్లో ఆయన వేసిన సెట్స్ ట్రెండ్ సెట్టర్ అనే చెప్పాలి. వరుసగా సెట్స్ వేస్తూ సినిమాలు తీయడం తనను దెబ్బ కొట్టిందని అన్నారు. ఈ విషయంలో స్టార్ హీరో మహేష్ బాబు సైతం తనను హెచ్చరించారని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

గుణశేఖర్ మాట్లాడుతూ.. "భారీ సెట్స్ వేసి సినిమాలు తీయడం నన్ను దెబ్బ కొట్టింది. సైనికుడు సమయంలో వేయి స్తంభాల గుడి సెట్ వేశాం. అప్పటికే ఆ ట్రాప్ లో నేను పడిపోయాను. ఆ సమయంలో మహేష్ బాబు నన్ను హెచ్చరించారు. సెట్స్ భారీగా వేయడం వల్ల అక్కడే ఎక్కువ వర్క్ చేయాలనే ఉద్దేశం పెరుగుతుంది. దీంతో కథ అటు వైపు తిరుగుతోందని అనిపిస్తుందని మహేష్ చెప్పారు. ఆలోచిస్తే అది నిజమే అనిపించింది. సెట్ వేశాం కాదని అక్కడే ఎక్కువగా షూటింగ్స్ చేశాము. దీంతో కథ లిమిట్ మారిపోయింది. మహేష్ మాటలతో రియలైజ్ అయ్యాను. అప్పటి నుంచి సెట్స్ జోలికి వెళ్లలేదు. చూడాలని ఉంది.. ఒక్కడు సినిమాలకు కథ ప్రకారమే వెళ్లాను. ఆ తర్వాతే సెట్స్ ట్రాప్ లో పడ్డాను." అంటూ చెప్పుకొచ్చారు.





## పోషకాల పవర్‌హౌస్..

ఆరోగ్యకరమైన ఆహారంలో ఆకుకూరలకు విశిష్టమైన స్థానం ఉంది. అయితే, వాటిలో పాలకూరది ప్రత్యేకమైన స్థానం. ఇది రుచిగా ఉండటమే కాకుండా, మన శరీరానికి అవసరమైన అనేక రకాల పోషకాలను అందిస్తుంది. అందుకే.. పాలకూరను ఒక దివ్యమైన ఆహార ఔషధంగా పరిగణించవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఇది శరీరానికి కావాల్సిన అన్ని విటమిన్లు, ఖనిజాలకు నిలయం.. పాలకూరలో ఐరన్, కాల్షియం, ఫైబర్, విటమిన్లు, పొటాషియం వంటి పోషకాలు దాగున్నాయి.. పాలకూర అందించే అద్భుతమైన పది ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం..

పాలకూర టాప్ 10 ప్రయోజనాలు..

ఐరన్ (ఇనుము): ఈ రోజుల్లో చిన్న, పెద్ద అందరిలోనూ ఐరన్ లోపం సాధారణమైపోయింది. రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి ఐరన్ అత్యంత కీలకం. 100 గ్రాముల పాలకూరలో 2.7 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తుంది, ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది.

కాల్షియం: ఎముకలు, దంతాల ఆరోగ్యానికి కాల్షియం అత్యవసరం. ముఖ్యంగా మహిళలకు, పెరిగే పిల్లలకు, వృద్ధులకు ఇది చాలా ముఖ్యం. 100 గ్రాముల పాలకూర ద్వారా 99 మైక్రోగ్రాముల కాల్షియం అందుతుంది. గర్భస్థ శిశువుల ఎముకల పెరుగుదలకు కూడా ఇది అవసరం.

ఫైబర్ (పీచుపదార్థం): జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఫైబర్ ఎంతో అవసరం. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది.. గ్లూకోజ్‌ను స్థిరంగా విడుదల చేస్తుంది. పాలకూరలో క్యాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. 100 గ్రాముల పాలకూరలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

పొటాషియం: శరీరంలోని అనేక జీవక్రియలు సక్రమంగా జరగడానికి పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. రక్తపోటును నియంత్రించడంలో, కండరాల నొప్పులను నివారించడంలో, గుండె జబ్బుల నివారణలో ఇది తోడ్పడుతుంది. ముఖ్యంగా పోస్ట్ మెనోపాజ్ దశలోని మహిళలకు ఇది చాలా అవసరం. 100 గ్రాముల పాలకూరలో 558 మిల్లీగ్రాముల పొటాషియం లభిస్తుంది.

ఫోలేట్: సంతానం కోసం ప్రయత్నిస్తున్న వారికి, గర్భిణీలకు ఫోలేట్ చాలా అవసరం. గర్భస్థ పిండం ఎదుగుదలకు, అభివృద్ధికి ఇది కీలక పోషకం. శిశువు మెదడు, వెన్నుముక సరైన అభివృద్ధికి ఫోలేట్ ప్రధానం. 100 గ్రాముల పాలకూరలో 165 మైక్రోగ్రాముల ఫోలేట్ ఉంటుంది.

విటమిన్ ఎ: కంటి చూపును మెరుగుపరచడంలో, చర్మాన్ని మెరిపించడంలో, జుట్టు పెరుగుదలకు విటమిన్ ఎ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర ద్వారా 141 మైక్రోగ్రాముల విటమిన్ ఎ లభిస్తుంది.

విటమిన్ సి: ఇది గొప్ప యాంటీఆక్సిడెంట్. రోగనిరోధక శక్తిని పెంచి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది. విటమిన్ సి పూర్తి ప్రయోజనం పొందాలంటే పాలకూరను ఎక్కువ సేపు ఉడికించకూడదు. 100 గ్రాముల పాలకూరలో 28.1 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది.

విటమిన్ కె: వెన్నునొప్పి, జుట్టు రాలడం వంటి సమస్యలను నివారించడంలో విటమిన్ కె ప్రధాన పాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూరలో 482.9 మైక్రోగ్రాముల విటమిన్ కె ఉంటుంది.

సోడియం: కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరుకు సోడియం అవసరం. శరీరంలో సోడియం తక్కువగా ఉంటే తలనొప్పి, కండరాల బలహీనత వంటివి వస్తాయి. 100 గ్రాముల పాలకూరలో 79 మిల్లీగ్రాముల సోడియం ఉంటుంది.

మెగ్నీషియం: హార్మోన్ల నియంత్రణ, ఎముకల ఆరోగ్యం, కాల్షియం శోషణ వంటి వాటికి మెగ్నీషియం అవసరం. 100 గ్రాముల పాలకూరలో 79 మైక్రోగ్రాముల మెగ్నీషియం లభిస్తుంది.

ఇలా పాలకూర ఒక మల్టీవిటమిన్ క్యాప్సూల్ కంటే గొప్పగా పనిచేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, కిడ్నీ స్టోన్స్ (మూత్రపిండాల్లో రాళ్లు) వచ్చే అవకాశం ఉన్నవారు పాలకూర వినియోగాన్ని తగ్గించుకోవాలి. మిగతా అందరూ తమ ఆహారంలో పాలకూరను చేర్చుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.



## ఆసుపత్రి మెట్లు ఎక్కడం ఎందుకు...?

నేటి వేగవంతమైన జీవితంలో మనకు చిన్న తలనొప్పి వచ్చినా లేదా కడుపులో అసౌకర్యంగా అనిపించినా వెంటనే మందు మాత్రలు మింగే అలవాటు మనకు ఏర్పడింది. అయితే, ప్రతి చిన్న విషయానికి ఇంగ్లీష్ మందులపై ఆధారపడటం వల్ల కాలక్రమేణా శరీర సహజ రోగనిరోధక శక్తి తగ్గుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే, ప్రతి చిన్న విషయానికి ఇంగ్లీష్ మందులపై ఆధారపడటం వల్ల కాలక్రమేణా శరీర సహజ రోగనిరోధక శక్తి తగ్గుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మన ప్రకృతిలో, మన ఇళ్ల చుట్టూ అనేక రకాల ఔషధ మొక్కలు ఉన్నాయి. ఆయుర్వేద వైద్య నిపుణుల ప్రకారం, ప్రతిరోజూ కొన్ని ప్రత్యేకమైన ఆకులను నమలడం వల్ల అనేక దీర్ఘకాలిక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని నమ్ముతారు.

బొప్పాయి ఆకులు:

## టీ20 ప్రపంచ కప్ హిస్టరీలో టీమిండియాకు ఊహించని షాక్.

సందడి మొదలైంది. దాదాపుగా అన్ని జట్లు తమ తొలి మ్యాచ్ లను పూర్తిచేశాయి. అయితే, అసలు ఐసీసీ టీ20 ప్రపంచకప్ హిస్టరీలో టాప్ 10 బౌలర్ల గురించి మాట్లాడితే.. ఈ విషయంలో భారత జట్టుకు భారీ షాక్ తగలింది. ఎందుకంటే, ఈ లిస్ట్ లో ఒకే ఒక్క ప్లేయర్ చోటు దక్కించుకున్నాడు. ఆ వివరాలు ఏంటో ఓసారి చూద్దాం..

ఐసీసీ టీ20 ప్రపంచకప్ తొలి ఎడిషన్ 2007లో జరిగింది. ఈ ఏడాది భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఈ మెగా టోర్నీని నిర్వహిస్తున్నాయి. ఇప్పటి వరకు జరిగిన అన్ని ప్రపంచకప్ లలో భారత ఆటగాళ్ల ప్రదర్శన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా బ్యాటర్ల విషయానికి వస్తే భారత జట్టుకు తిరుగులేదు. కానీ, బౌలర్ల విషయానికి వస్తే మాత్రం కచ్చితంగా ప్రశ్నించుకోవాల్సిందే. ఎందుకంటే, టాప్ 10లో ఒక్క ప్లేయర్ కూడా లేకపోవడం గమనార్హం. టీ20 ప్రపంచకప్ హిస్టరీని ఓసారి పరిశీలిస్తే.. అత్యంత విజయవంతమైన బౌలర్లలో టాప్ 5 లిస్ట్ లో ఆసియా నుంచే ఉన్నారు. కానీ, వీరిలో ఒక్కరు కూడా భారత జట్టు నుంచి లేకపోవడం గమనార్హం. ఇక ఈ ఏడాది టోర్నమెంట్ లో మెరుగైన ప్రదర్శన చేస్తే ఆసీస్ బౌలర్ ఆడమ్ జంపాతోపాటు సౌతాఫ్రికా బౌలర్ అన్రిక్ నార్జే టాప్ 5లో చోటు దక్కించుకోవచ్చు.

అర్షదీప్ సింగ్ టాప్ 5లో చేరే ఛాన్స్..

టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ టాప్ 10లో చేరే ఛాన్స్ ఉంది. మెరుగైన ప్రదర్శన చేస్తే కచ్చితంగా టాప్ 5లో ఉంటాడు. ప్రస్తుతం ఈ టీమిండియా లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ 19వ స్థానంలో నిలిచాడు. ఇప్పటి వరకు 15 మ్యాచ్ లు ఆడిన అర్షదీప్ 29 వికెట్లతో 19వ స్థానంలో చోటు దక్కించుకున్నాడు. ఇక టీమిండియా తరపున అత్యంత విజయవంతమైన బౌలర్ గురించి మాట్లాడితే రవిచంద్రన్ అశ్విన్ ఒక్కడే ఉన్నాడు. అశ్విన్ 24 మ్యాచ్ ల్లో 32 వికెట్లు పడగొట్టి 13వ స్థానంలో నిలిచాడు. బంగ్లాదేశ్ బౌలర్ షకీబ్ అల్ హాసన్ 43 మ్యాచ్‌ల్లో 50 వికెట్లతో తొలి స్థానంలో నిలిచాడు. అలాగే శ్రీలంకకు చెందిన వానిందు హసరంగా 40 వికెట్లతో (20 మ్యాచ్‌ల్లో) రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది 34 మ్యాచ్‌ల్లో 39 వికెట్లతో 3వ స్థానంలో చోటు దక్కించుకున్నాడు. ఇక ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ 38 వికెట్ల(24 మ్యాచ్‌ల్లో)తో నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇక ఐదవ స్థానంలో శ్రీలంక మాజీ ఫాస్ట్ బౌలర్ లసిత్ మలింగ 38 వికెట్ల(31 మ్యాచ్‌ల్లో)తో నిలిచాడు.

టీ20 ప్రపంచకప్ 2026లో పోటీ తీవ్రం..

కంగారు బౌలర్ ఆడమ్ జంపా 36 వికెట్లతో 6వ స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది టోర్నమెంట్ లో అద్భుత ప్రదర్శన చేస్తే కచ్చితంగా టాప్ 5లో నిలిచే ఛాన్స్ ఉంది. ఆ తర్వాతి స్థానంలో పాకిస్తాన్ మాజీ బౌలర్ సయీద్ అజ్మల్ (23 మ్యాచ్‌ల్లో 36 వికెట్లు) నిలిచాడు. న్యూజిలాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీ (25 మ్యాచ్‌ల్లో సౌథీ 36 వికెట్లు) ఎనిమిదో స్థానంలో ఉండగా.. దక్షిణాఫ్రికాకు చెందిన అన్రిచ్ నార్జే (19 మ్యాచ్‌ల్లో 35 వికెట్లు) తొమ్మిదో స్థానంలో నిలిచాడు. పదో స్థానంలో శ్రీలంకకు చెందిన అజంతా మెండిస్ (21 మ్యాచ్‌ల్లో 35 వికెట్లు) నిలిచాడు.




## సూర్యతో షేక్‌హ్యాండ్..

టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌పై ఉత్కంఠ ఇంకా కొనసాగుతోంది. ఈ నెల 15న కొలంబోలో జరగాల్సిన మ్యాచ్‌పై పాకిస్తాన్ తీసుకున్న బాయ్‌కాట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కీలక పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రతినిధులు పాకిస్తాన్‌కు చేరుకుని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ నఖ్వీతో అత్యవసర సమావేశం నిర్వహించారు. లాహోర్‌లో జరిగిన ఈ సమావేశంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం కూడా పాల్గొన్నారు. ఈ చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ అత్యవసర బేటీలో, పాకిస్తాన్ తన బహిష్కరణను తప్పించేందుకు కొన్ని షరతులను ఐసీసీ ముందు ఉంచినట్లు సమాచారం. పీసీబీ ఛైర్మన్ నఖ్వీ ఐసీసీకి మూడు ప్రధాన డిమాండ్లను సమర్పించారు. మొదటిది, పాకిస్తాన్‌కు వార్షిక నిధులు పెంచడం. ఇది పాకిస్తాన్ క్రికెట్ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు అవసరమని పీసీబీ భావిస్తోంది. రెండవది, భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లను తిరిగి ప్రారంభించేందుకు ఐసీసీ సహకారం అందించాలని పీసీబీ కోరింది. ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు మెరుగుపడటానికి ఇది కీలకమని పీసీబీ వాదన. మూడవది, భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లలో ఆటగాళ్ళు సంప్రదాయ హ్యాండ్ షేక్‌లను పాటించాలని నఖ్వీ కోరారు. గతంలో ఆసియా కప్‌లో చోటు చేసుకున్న నో హ్యాండ్ షేక్ ఘటనను ఈ సందర్భంగా నఖ్వీ ప్రస్తావించినట్లు తెలుస్తుంది. అన్నింటి కంటే హ్యాండ్ షేక్ డిమాండ్ నఖ్వీ పర్సనల్ అని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అటు ఈ సమావేశంలో బంగ్లాదేశ్ కూడా తన డిమాండ్లను వెల్లడించింది. బీసీబీ ఐసీసీ నుంచి ఆర్థిక పరిహారం ఇవ్వాలని కోరింది. అదనంగా, భవిష్యత్తులో ఒక అంతర్జాతీయ టోర్నమెంట్ నిర్వహణ హక్కులు తమకు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ముఖ్యంగా 2028 అండర్-19 ప్రపంచకప్ నిర్వహణపై బంగ్లాదేశ్ ఆసక్తి చూపినట్లు సమాచారం. కాగా, ఈ కీలక అంశాలపై రెండు, మూడు రోజుల్లోనే తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com